మొదటి పేజి తరువాయి

## తెలంగాణ నీటిని ఆంధ్రాకు గురుదక్షిణ.!

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతలను తీసుకువచ్చారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా కొడంగల్, నారాయణపేట ప్రాంతాల్లో లక్ష 30 వేల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు ఇచ్చేందుకు కేసీఆర్ డిజైన్ చేస్తే .. రేవంత్ రెడ్డి 60 వేల ఎకరాలకు ఒక్క పంటకు నీటికి తెచ్చేలా డిజైన్ చేశారు ఉన్న నీళ్లను వాడుకోకుండా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేయకుండా పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి రైతులకు ఈ సర్కారు తీవ్ర అన్యాయం చేశారు పాలమూరు డీపీఆర్ వెనక్కి పంపి రెండేళ్లయినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఆంధ్రాలో గురువు, తెలంగాణలో శిష్యుడు సీఎంలుగా ఉన్నారు. శిష్యుడికి సలహాదారు ఆంధ్రా నుండి వచ్చిన ఆదిత్యనాథ్ దాస్ ఇక జెన్ కో, రెడ్కో, ట్రాన్స్ కో కు కూడా ఆంధ్రా అధికారులను తీసుకువచ్చి వారికింద తెలంగాణ ఉద్యోగులను పనిచేయిస్తున్న దుస్థితి నెలకొంది పాలమూరు అవసరాల కోసం 55 ఏళ్ల కాలంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల్లో కనీసం 20 నుండి 25 టీఎంసీలకు సరిపడా రిజర్వాయర్లు నిర్మించలేదు 35 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్న పాలమూరుకు కాంగ్రెస్ చేసిన పాపం ఇది పాలమూరు ఎత్తిపోతల కింద కేసీఆర్ 70 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్లు నిర్మించారు పనికిరాదన్న పాలమూరు ఎత్తిపోతలకు రేవంత్ రెడ్డి తన మామ జైపాల్ రెడ్డి పేరు పెట్టుకున్నాడు .. దాని నుండి చేపట్టనున్న రూ.1800 కోట్ల డిండి పనులు రేవంత్ తమ బావమరిదికి ఇచ్చుకున్నాడు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టు దగ్గర ధర్నా చేయడం విచిత్రం చేతనైతే ఢిల్లీలో, అమరావతిలో ధర్నా చేయండి .. ఇక్కడ డ్రామాలు ఆపండి పాలమూరు రంగారెడ్డి పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు

## ఏపీలో చేనేతలకు 'పవర్' గిఫ్ట్...

(మరమగ్గాలకు) 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయనున్నారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించి, సంక్షోభంలో ఉన్న చేనేత వృత్తికి అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,04,488 చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. వీరిలో సుమారు 93,000 చేనేత మగ్గాల కుటుంబాలు, 11,488 పవర్‌లూమ్ కుటుంబాలు ఉన్నాయి. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ రాయితీ ద్వారా ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి ఏడాదికి రూ.8,640 ఆదా కానుండగా, ఒక్కో పవర్‌లూమ్ యూనిట్‌కు ఏటా రూ.21,600 వరకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. ముడిసరుకు, రంగుల అద్దకం, నేత పనులకు విద్యుత్ అత్యవసరం కావడంతో, ఈ ఉచిత సరఫరా వారి ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించనుంది. ఉచిత విద్యుత్ పథకంతో పాటు, చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం మరిన్ని కీలక చర్యలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్నలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచింది. దీంతో పాటు రూ.5 కోట్ల విలువైన థ్రిఫ్ట్ ఫండ్ నిధులను సహకార సంఘాలకు విడుదల చేసింది. ఆధునిక యంత్రాల కొనుగోలుపై 90 శాతం రాయితీ, ముడిసరుకులపై 15 శాతం సబ్సిడీ వంటి ప్రోత్సాహకాలను అందిస్తోంది. చిన్న తరహా క్లస్టర్ల అభివృద్ధికి రూ.10.44 కోట్లు కేటాయించింది. అంతేకాకుండా, చేనేత ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేర్చేందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వేదికలతో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. తాజాగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడం ద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.

## ధైర్యంగా ఉండండి.. అండగా ఉంటాం..

అక్రమ వ్యాపారం చేసిన వారి వద్ద స్వాధీనం చేసుకున్న టపాసులను తరలిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని మంత్రి తెలిపారు. ముగ్గురు కూడా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందుతోందన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఉదయం చల్లపల్లి పోలీస్ వాహనంలో పేలుడు సంభవించింది. దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులను పోలీసు వాహనంలో తరలిస్తుండగా ప్రమాదం జరిగింది. వాహనంలోని టపాసులు ఒక్కసారిగా పేలడంతో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఎస్సై సహా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

## రేవంత్ రెడ్డి అసెంబ్లీలో 'పహిల్వాన్' భాష మాట్లాడుతున్నారు

కేరళ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అవసరమేమో కానీ తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ శాసనసభ్యులకు ప్రజా సమస్యలు ముఖ్యమని అన్నారు.

### రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు తేడా లేదు

కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు పెద్దగా తేడా లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయని అన్నారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లాంటి వారు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారని గుర్తు చేశారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పిందని వెల్లడించారు. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టారని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వస్తున్నాయని తెలిపారు. సీఆర్ పాటిల్ తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని అడిగితే సమాధానం వస్తుందని అన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో రూ.50 కోట్లు ఖర్చు చేస్తే మరో 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని రెండేళ్ల నుంచి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించడం లేదని ఆరోపించారు. మా మీద కోపం ఉంటే తీర్చుకోవచ్చు... కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపించవద్దని కోరారు.

## రేపటి నుంచి తెలంగాణలో చికెన్ దుకాణాలు బంద్..

ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

## ఎల్డీఎఫ్ గెలుపును కోరుకుంటున్న మోదీ..
## విమర్శలు గుప్పించిన రాహుల్

బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు.

### రెండు సిద్ధాంతాల మధ్య పోరు

ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు.

### శబరిమలపై ఎందుకు మౌనం?

ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని,

## తెలంగాణకు వడగళ్ల గండం..
## ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

తెలంగాణలో రాగల రెండు రోజుల పాటు అకాల వర్షాలు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా నేడు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వానలు పడే ప్రమాదం ఉండటంతో అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. రేపు కూడా కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని, గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. అటు రాజధాని హైదరాబాద్‌లో సైతం నేడు, రేపు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో తుపాను తరహా వాతావరణం నెలకొనే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అకాల మార్పుల దృష్ట్యా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అలాగే భారీ ఈదురుగాలుల సమయంలో ప్రజలు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఉండవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని వాతావరణ కేంద్రం విజ్ఞప్తి చేసింది. ద్రోణి ప్రభావం మరియు గాలుల కలయిక కారణంగానే ఈ అకాల మార్పులు సంభవిస్తున్నాయని నిపుణులు

## ప్రపంచ మార్కెట్ లో విశ్వసనీయ సెమీకండక్టర్ సప్లయర్ గా భారత్

మొదటి పేజి తరువాయి

వహించే సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.

### క్రైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్ విశేషాలు

మంగళవారం గుజరాత్‌లోని సనంద్‌లో క్రైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మైక్రాన్ ప్లాంట్ తర్వాత దేశంలో అందుబాటులోకి వచ్చిన రెండో అతిపెద్ద సెమీకండక్టర్ యూనిట్ ఇదే కావడం విశేషం. సుమారు రూ.3,300 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఈ ప్లాంట్, చిప్‌ల తయారీలో భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపించనుంది. ఇక్కడ ప్రధానంగా అడ్వాన్స్‌డ్ ఇంటెలిజెంట్ పవర్ మాడ్యూల్స్-'ఐపీఎం'లను తయారు చేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక మోటార్ డ్రైవ్‌లు, గృహోపకరణాల్లో విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి ఈ ఐపీఎంలు ఎంతో కీలకం. ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ అప్లికేషన్లకు అవసరమైన కాంపాక్ట్, రిలయబుల్ పవర్ స్విచింగ్ సెమీకండక్టర్లను ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఈ ప్లాంట్ నుంచి రోజుకు 63.3 లక్షల యూనిట్ల ఉత్పత్తి జరగనుంది. భారత చిప్ ఎకోసిస్టమ్‌లో ఉన్న అంతరాన్ని పూరించడమే కాకుండా, ప్రపంచ సెమీకండక్టర్



మార్కెట్‌లో భారత్ కీలక శక్తిగా ఎదగడానికి ఈ ప్లాంట్ దోహదపడనుంది.

సమ్రాట్ సంప్రతి మ్యూజియం ప్రారంభం

మరోవైపు, మహావీర్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కోబా గ్రామంలో నిర్మించిన సమ్రాట్ సంప్రతి మ్యూజియంను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మహావీర్ జైన ఆరాధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ మ్యూజియాన్ని జైన గురువుల సమక్షంలో మోదీ ఆవిష్కరించారు. జైన వారసత్వం, అహింసా విలువల చాటిచెప్పేలా ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దారు. ఈ మ్యూజియానికి మౌర్య చక్రవర్తి అశోకుడి మనవడైన సమ్రాట్ సంప్రతి మహారాజ్ పేరు పెట్టారు. మ్యూజియంలో ప్రాచీన భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రదర్శించే 2వేల కన్నా ఎక్కువ అరుదైన కళాఖండాలు ఉన్నాయి. శతాబ్దాల నాటి రాతి, లోహ విగ్రహాలు, పురాతన రాతప్రతులు, నాణేలను ఇక్కడ పొందుపర్చారు. సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి అత్యాధునిక ఆడియో-విజువల్ టెక్నాలజీని ఇక్కడ వినియోగించారు. వాటన్నిటినీ ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడి జైన మతగురువులతో సంభాషించారు.

### 900 రోజుల్లోనే అంతా కంప్లీట్

వాస్తవానికి 2026 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ మైక్రాన్ సెమీకండక్టర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాజెక్ట్ వేగాన్ని గురించి హైలెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ సెమీకండక్టర్ ప్లాంట్ కోసం 2023 జూన్ లో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. సెప్టెంబర్ లో శంకుస్థాపన జరిగింది. 2026 ఫిబ్రవరి నాటికే వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైంది. వాస్తవానికి అభి వృద్ధి చెందిన దేశాల్లో కూడా ఇలా చేయడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. కానీ భారతదేశం ఈ అసాధ్యమైన పనిని కేవలం 900 రోజుల్లో పూర్తి చేసింది. ఉద్దేశాలు స్పష్టంగా ఉన్నప్పుడు, వేగవంతమైన జాతీయ అభివృద్ధి పట్ల అంకిత భావం ఉన్నప్పుడు, విధాన నిర్ణయాలు సహజంగానే ఊపందుకుంటాయి" అని ఆయన అన్నారు.

## బంగాల్ లో ఓటర్ల హక్కులకు ముప్పు

మొదటి పేజి తరువాయి

చేర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బిహార్, రాజస్థాన్, హరియాణా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.

### బీజేపీకి బంగాల్ ప్రజలపై గౌరవం లేదు!

పశ్చిమ మేదినిపుర్ జిల్లా చంద్రకోణాలో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడిన మమతా, ఒక్క రోజులోనే సుమారు 30 వేల కొత్త ఓటర్ల నమోదు ఫారాలు సమర్పించారని తెలిపారు. దీనిపై సమాచారం అందడంతో అభిషేక్ బెనర్జీ తన ప్రచారాన్ని మధ్యలో వదిలి ఈసీ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. బీజేపీకి బంగాల్ ప్రజలపై గౌరవం లేదని, ఎన్నికల్లో గెలవడానికి ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉందని మమతా విమర్శించారు. ూ×= ప్రక్రియ పేరుతో మహిళలు, మైనారిటీల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు.

### నాన్ వెజ్ పై నిషేధం విధించే ప్రమాదం

"బీజేపీ, ఈసీ కలిసి ప్రజల పౌరసత్వం, రాజ్యాంగ హక్కులను లాక్కుంటున్నాయి. దీనికి వ్యతిరేకంగా మేము చివరి వరకు పోరాడుతాం" అని మమత స్పష్టం చేశారు. అలాగే, బీజేపీ అధికారంలోకి వస్తే బంగాల్ ప్రజల ఆహారపు అలవాట్లపై కూడా నియంత్రణలు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రత్యేకంగా నాన్-వెజ్ ఆహారంపై నిషేధం విధించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చీ=జ అమలు చేయాలని చూస్తోందని, అయితే తమ ప్రభుత్వం ఉన్నంత కాలం బంగాల్ లో చీ=జకి అనుమతి ఇవ్వబోమని మమత తేల్చి చెప్పారు. డిటెన్షన్ క్యాంపుల ఏర్పాటుకు కూడా తాము వ్యతిరేకమని తెలిపారు. ఇంకా బ్యాంకురా, బిష్ణుపుర్, గర్బేటా ప్రాంతాల్లో జరిగిన సభల్లో మమతా బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. లక్షలాది నిజమైన ఓటర్ల పేర్లు తొలగించారని, అల్లర్లకు ప్రోత్సాహం ఇచ్చారని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను అడ్డుకున్నారని ఆరోపించారు.

### బంగాలీ మాట్లాడే వలస కార్మికులను వేధిస్తోందంటూ!

బీజేపీ ఒక బార్బరిక్ పార్టీ అని, బంగాలీ మాట్లాడే వలస కార్మికులను వేధిస్తోందని మమతా విమర్శించారు. బెంగాల్ యువత ప్రతిభ, సంస్కృతి, విజయాలపై బీజేపీకి అసూయ ఉందని వ్యాఖ్యానించారు. తనను కొనుగోలు చేయలేరనే కారణంతోనే బీజేపీ నాయకులు తనను ద్వేషిస్తున్నారని కూడా మమతా పేర్కొన్నారు. ఇక ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులెవరో పట్టించుకోకుండా, తానే అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థినిగా భావించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. మరోవైపు, బీజేపీ నకిలీ ఓటర్ల నమోదు చేసిందంటూ టీఎంసీ ఆరోపించిన నేపథ్యంలో విచారణ జరుపుతామని బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. తన కార్యాలయంలోని సీసీటీవీ ఫుటేజీని సమీక్షిస్తానని హామీ ఇచ్చారు. ఓటర్ల జాబితాలో తొలిసారి ఓటు వేసేవారిని చేర్చడానికి లేదా ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి ఓటరును మార్చడానికి ఫారం 6 నింపుతారు. సుప్రీంకోర్టు ఆదేశాలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ, బీజేపీ కొద్ది గంటల్లోనే సుమారు 30,000 ఫారం 6 లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయానికి సమర్పించిందని టీఎంసీ నాయకుడు అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. సోమవారం సీఈఓతో సమావేశమైన అనంతరం అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ, "సుప్రీంకోర్టు ఆదేశాలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ, ఈరోజు ఆరు నుంచి ఏడు గంటల్లోనే సుమారు 30,000 ఫారం 6 లు సీఈఓ కార్యాలయానికి వచ్చాయని మాకు విశ్వసనీయ సమాచారం ఉంది" అని అన్నారు. సీఈఓ సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేకపోయారని, టీఎంసీ దీనిని చూస్తూ ఊరుకోదని ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై స్పందిస్తూ, ఎన్నికల సంఘం ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తోందని, విచారణ జరుపుతామని మనోజ్ కుమార్ అగర్వాల్ అన్నారు. తప్పుడు సాకులతో ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చమని దరఖాస్తు చేసుకునేవారు చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని కూడా హెచ్చరించారు.

## అట్టడుగు స్థానం నుంచి అగ్రస్థానానికి..
## అదరగొట్టిన పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాక జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధీనంలో ఉన్న ఈ శాఖ గత వైకాపా ప్రభుత్వ హయాంలో జాతీయ స్థాయిలో అట్టడు స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో అధికార మార్పిడి చోటుచేసుకున్న తర్వాత ఆ శాఖను పవన్ కళ్యాణ్ ఏరికోరి తీసుకున్నారు. కనీసం రెండేళ్లు పూర్తికాకముందే ఆ శాఖ జాతీయ స్థాయిలో సంచలనాలు సృష్టిస్తోంది. ఫలితంగా అట్టడుగు స్థానం నుంచి అగ్రస్థానానికి చేరుకుంది. పైగా, ఆ శాఖకు ఏకంగా ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకుగానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది. ఈ వివరాలను పరిశీలిస్తే, రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్-జన్ భాగీదారి అనే రెండు కీలక విభాగాల్లో ఏపీ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మరో



విభాగంలో ద్వితీయ స్థానం, ఇంకో రెండు విభాగాల్లో తృతీయ స్థానం దక్కించుకుని మొత్తం ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ పనితీరు విశేషంగా మెరుగుపడింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే విభాగంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. అలాగే, తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించే 'జల్ సంచయ్ - జన్ భాగీదారీ' కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులోభాగంగానే 'పల్లెపండుగ 1.0', 'పల్లెపండుగ 2.0' వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. గ్రామసభలలో వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా 'పల్లెవెలుగు' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడి, జాతీయ స్థాయిలో ఈ పురస్కారాలు దక్కడం విశేషం.

## చమురు కావాలంటే రెండే దారులు..
## అమెరికా లేదా హర్మూజ్ వెళ్లి తెచ్చుకోండి..!

మొదటి పేజి తరువాయి

నాటో దేశాలను మరోసారి హెచ్చరించారు. ప్రస్తుతం నాటో కూటమి సహా పలు దేశాల ముందు రెండే దారులున్నాయి. ఒకటి అమెరికా నుంచి చమురు కొనడం లేదంటే హర్మూజ్ జలసంధి నుంచి చమురు నౌకలను సురక్షితంగా రప్పించుకోవడం అని ట్రంప్ సలహా ఇచ్చారు. నాలుగు వారాలకు పైగా కొనసాగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో బ్రిటన్ సహా పలు దేశాల్లో చమురు కొరత ఏర్పడింది. ఈ యుద్ధం తీవ్రంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ బ్రిటన్ సహా ప్రపంచ దేశాలకు కీలక సలహా ఇచ్చారు. 'హర్మూజ్ జలసంధి మూసివేత కారణంగానే బ్రిటన్‌తో పాటు మాతో సహకరించడానికి నిరాకరించిన దేశాలకు ముడి చమురు లభించడం లేదు. ఈ సందర్భంలో నేను మీకో సలహా ఇస్తున్నా. ఒకటి అమెరికా నుంచి ఆయిల్ కొనండి. మా దగ్గర చాలా చమురు ఉంది. రెండోది.. హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటేందుకు ధైర్యాన్ని ప్రదర్శించి చమురు తెచ్చుకోండి. మీకోసం మీరు పోరాడడం ఎలాగో ఇప్పుడైనా నేర్చుకోవడం మొదలెట్టండి. అమెరికా ఇక ఏమాత్రం మీకు సాయం చేయదు. మాకు మీరు సాయపడలేదుగా. ఇరాన్‌ను తప్పనిసరిగా నాశనం చేస్తాం. ఈ కష్టమైన పని పూర్తైంది. సో. మీరు వెళ్లి మీ చమురు తెచ్చుకోండి' అని ట్రుత్ సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పోస్ట్ పెట్టారు.

### 100 అమెరికన్ డాలర్లకు

అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా ప్రపంచ దేశాలకు దాదాపు 20 శాతం చమురు సరఫరా అవుతుంది. అయితే.. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయేల్ దాడులకు ప్రతిచర్యగా ఇరాన్ ఈ మార్గాన్ని మూసేసింది. దాంతో, చమురు దిగుమతులు తగ్గిపోయాయి. ఫలితంగా యుద్ధానికి ముందు మార్కెట్లో 75 అమెరికన్ డాలర్లున్న బ్యారెల్ చమురు ధర ప్రస్తుతం వంద అమెరికన్ డాలర్లకు చేరింది. దాంతో.. హర్మూజ్ జలసంధిని తెరిచి




ఉంచేందుకు యుద్ధ నౌకలు పంపాలని మిత్ర దేశాలను ట్రంప్ అభ్యర్థించారు. కానీ, నాటో సహా ఎవరూ ముందుకు రాలేదు. తన మాటకు విలువ లేదని తెలిసిన ట్రంప్ నాటో దేశాలకు అమెరికా ఏ విధమైన సాయం చేయదని ప్రకటించారు. అంతేకాదు హర్మూజ్ జలసంధిని తెరవకుంటే ఖర్గ్ ద్వీపం, విద్యుత్ కేంద్రాలను పేల్చేస్తామని ఇరాన్‌ను హెచ్చరించారు. అయినా సరే ఇరాన్ మాత్రం తగ్గేదేలే అంటూ క్షిపణి దాడులను కొనసాగిస్తోంది.

## వెంటాడిన డెడ్‌లైన్ భయం.. ఏకంగా 25 మంది మావోయిస్టులు సరెండర్

ఛత్తీస్‌గఢ్ దంతెవాడలో 25 మంది మావోయిస్టులు ఒకేసారి లొంగిపోయారు. సెక్రటరీలు, ట్రెజరర్లు వంటి కీలక నేతలు హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు.

ఛత్తీస్‌గఢ్ లో మావోయిస్టు ఉద్యమానికి దాదాపు ఎండ్ కార్డు పడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వ 'నియద్ నెల్లానార్' పథకం, పోలీసుల 'లోన్ వర్రాటు' ప్రచారంతో ప్రభావితమై, వివిధ మావోయిస్టు దళాలకు చెందిన మొత్తం 25 మంది కీలక సభ్యులు ఈ రోజు గంగులూరు పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ అధికారుల సమక్షంలో ఈ లొంగుబాటు జరిగింది. తుపాకీతోనే కాదు.. వ్యూహంతో గెలిచారు.. ఆపరేషన్ కగార్ డెడ్ లైన్ వేళ ఈ ఐపీఎస్‌పై జోరుగా చర్చ ఎందుకంటే?లొంగిపోయిన వారిలో




గంగులూరు ఏరియా కమిటీ, కిష్టారం ఏరియా కమిటీ, భైరమ్‌గఢ్ ఏరియా కమిటీలకు చెందిన ముఖ్యమైన సభ్యులు ఉన్నారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ కార్యదర్శులు, ఒకరు సంయుక్త కార్యదర్శి, నలుగురు ట్రెజరర్లు, ఆరుగురు కార్యవర్గ సభ్యులు, 12 మంది సాధారణ సభ్యులు ఉన్నారు. అందులో కొందరిపై ప్రభుత్వం గతంలోనే భారీ రివార్డులు ప్రకటించింది. పీఎల్‌జీఏ కీలక సభ్యుడు మోతీరామ్ ఒయామ్ , కేఏఎంఎస్ అధ్యక్షురాలు సుక్మతి ఒయామ్ (ూబనిఘీఅ ూఋఎ), మిలీషియా కమాండర్ మడ్వి భీమా లొంగిపోయిన వారి జాబితాలో ఉన్నారు. మావోయిస్టు అగ్ర నాయకత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక పద్ధతులు, స్థానిక గిరిజనులపై జరుగుతున్న వేధింపులు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై తాము జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు వెల్లడించారు. వీరి లొంగుబాటును జిల్లా ఎస్పీ, సీఆర్పీఎఫ్ అధికారులు ధృవీకరించారు. సరెండర్ అయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్షణ సహాయంగా రూ.25,000 నగదు, పునరావాస ప్యాకేజీని అందజేశారు. తుపాకీ పట్టిన యువత హింసను వీడి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సదువియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పోలీసులు పిలుపునిచ్చారు. ఈ లొంగుబాటుతో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల పట్టు మరింత బలహీనపడిందని భద్రతా బలగాలు భావిస్తున్నాయి.

## అకాల వర్షాలకు నేలకొరిగిన వరి పంటలు



బోధన్ మార్చ్ 31 వార్త నిర్భయం : బోధన్ నియోజకవర్గంలో ఎడపల్లి రెంజల్ నవపేట్ మండలాలలో ఈరోజు తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో తీవ్రమైన గాలివీస్తూ కురిసిన వర్షం పడింది, పంతులు కోత దశలో ఉండడంతో వరి పంట నేలకొరిగి నీటిలో తేలుతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎడపల్లి మండలం పోచారం గ్రామ రైతులు ఉదయం కూర్చున్న అకాల వర్షానికి తమ పంట కాస్త నీటి పాలు కావడంతో కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామ రైతులు జక్కు సాయన్న జక్కు చిట్టిబాబు సుంకరి సుదర్శన్ కట్ట సుధాకర్ సుంకరి సాయిలు కట్ట లక్ష్మయ్య కోల విజయ చందర్ తెనుగు అబ్బయ్య తమ పంట పొలాలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓం శ్రీ సద్గురు వే నమం శ్రీధర శివరామ దీక్షిత ఆచల గురు సంప్రదాయం



ఏదుల మండలం మార్చి 31 వార్త నిర్భయం

తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా చందుపట్ల గ్రామం.ఆశ్రమం పీఠాధిపతులు: శ్రీశ్రీశ్రీ పరమానంద శంకర్ నారాయణ స్వాములవారు వారి ఆధ్వర్యంలో పౌర్ణమి కార్యక్రమం తేదీ.2.4.2026 గురువారం రోజు చందుపట్ల గ్రామం.ఆశ్రమంలో నిర్వహించబడును. కావున గురు పుత్రులు అందరూ సకాలం లో విచ్చేసి అఖండ గురుపూజ కార్యక్రమంలో పాల్గొని గురు తీర్థ ప్రసాదములు స్వీకరించి గురు కృపకు పాత్రులు కావాల్సిందిగా. తెలియజేస్తు న్నాము. ఇట్లు: చందుపట్ల గ్రామ అచల ఆశ్రమ నిర్వహణ కమిటీ.

## చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ ప్రతిభ కనబరచాలి.

**ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు సన్మానించిన మంత్రి వాకిట శ్రీహరి**

**16 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికైన**



ఆత్మకూర్ మార్చి 31( వార్తా నిర్ణయం) ఆత్మకూర్ మండల కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు తెలంగాణ గురుకుల పాఠశాలకు 16 మంది విద్యార్థులు ఎంపికైన సందర్భంగా విద్యార్థులకు మంత్రి డా" వాకిటి శ్రీహరి సన్మానం ! ఆత్మకూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నందు గురుకుల కోచింగ్ తీసుకొని అత్యధిక సీట్లు సాధించిన 16 మంది విద్యార్థిని విద్యార్థులు. వర్షిత.. అనన్య, మైథిలి, తేజస్. సంతోష్ కుమార్,. నిహారిక, గాయత్రి,. పవన్, సాత్విక్, జెస్సికా,. సద్గుణ,. దీక్షిత్,. దేవి పౌర్ణమి . ఇందులో భాగంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా అంతే ఉత్సాహంతో ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు ప్రోత్సహించారు మున్సిపల్ చైర్మన్ నాగమణి , వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా , జిల్లా అధ్యక్షులు తులసి రాజు యాదవ్.కౌన్సిలర్ దండు శ్రీనివాసులు ,కోచింగ్ సెంటర్ యజమాన్యం మీర్జా అన్వర్ బేగ్ , మీర్జా అక్తర్ బేగ్, బంగారు భాస్కర్ మరియు ముఖ్య నాయకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## సుందరయ్య నగర్ లొ సిపిఎం. పార్టీ సభ్యుల సమావేశం..



వరంగల్ ప్రతినిధి మార్చి 31 (వార్త నిర్భయం) వరంగల్ 14 వ డివిజన్ సుందరయ్య నగర్ లో సి. పి. ఎం. పార్టీ సభ్యుల సమావేశం. ఎ. శాఖ కార్యదర్శి పంచకోటి సాంబమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సి. హెచ్ రంగయ్య,కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ పాల్గొన్నారు.ఈ సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి సి.హెచ్ రంగయ్య పార్టీ నిర్మాణం, సభ్యత్వం, శాఖ ల పనితీరు, భవిష్యత్ ప్రణాళికలు మొదలైన అంశాల పట్ల కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎ. శాఖ కార్యదర్శి పంచకోటి సాంబమూర్తి, బి. శాఖ కార్యదర్శి కోమండ్ల రాజు, సి. శాఖ కార్యదర్శి వంగరి రవీందర్, మరియు బి. శాఖ సహాయ కార్యదర్శి, కాశిబుగ్గ సోషల్ మీడియా,ఆవాజ్ జిల్లా కార్య దర్శి మహమ్మద్ రహీమ్ ఖాన్, మహిళా సీనియర్ నాయకురాలు దయ్యాల లక్ష్మి, బి. శాఖ సహాయ కార్యదర్శి బోనగాని నగేష్, సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం,సంధాని మొదలగు వారు పాల్గొన్నారు.

## బిజినపల్లి లో మెగా స్పెషలిస్ట్ ల వైద్య ఆరోగ్య శిబిరం...

**మండల ప్రజలు సద్విని యోగం చేసుకోండి...**

**వైద్యాధికారి డాక్టర్ పి.సృజన.**



నాగర్ కర్నూల్ బీరు మార్చి 31 (వార్తా నిర్భయం) బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజు ల ప్రణాళికలో భాగంగా స్పెషలిస్ట్ వైద్యులచే ఉచితంగా మెగా వైద్య ఆరోగ్య శిబిరం స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహిస్తున్నట్లు వైద్యా ధికారి డాక్టర్ పి.సృజన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లు గ్రామాలకు వచ్చి వైద్య శిబిరం ఏర్పాటు చేసినప్పుడు ప్రజలు నిపుణులైన వైద్యుల సలహాలు సూచనలు చికిత్సలు తీసుకొని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని అన్నారు.వైద్య శిబిరం నందు స్త్రీ వైద్య నిపుణులు,చిన్న పిల్లల వైద్యని నిపుణులు, ఎముకలు /కీళ్ల వైద్య నిపుణులు,దంత వైద్యనిపుణులు,కంటి వైద్య నిపుణులు,జనరల్ ఫిజీషియన్ మొదలగు వైద్యులు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాధారణ ఆస్పత్రి నుంచి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కాబట్టి బిజినపల్లి మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ ప్రత్యేక శిబిరంలో రోగులకు అన్ని రకాల మూత్ర రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి అనంతరం చికిత్స అందించనున్నట్లు తెలిపారు.వివరాలకు 9490927816, 9441628160 లో సంప్రదించాలన్నారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టండి: వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్



వరంగల్ ప్రతినిధి మార్చి 31 (వార్త నిర్భయం)

కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పటిష్టం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాల (కెయంసి) ఆడిటోరియంలో నిర్వహించిన వార్షిక నేర సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీ పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి మరియు వారెంట్ల అమలుపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.అక్రమ దందాలపై ఉక్కుపాదం ఇసుక అక్రమ రవాణా, గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం దందాలు మరియు పేకాట స్థావరాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచాలని

## రిటైర్డ్ ప్రొఫెసర్ కు పెన్షన్ వైద్య సహాయం అందించండి.

**ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారీ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్.వైద్య సహాయం అందించండి.**

**రిటైర్డ్ ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారీ ఆరోగ్యం అత్యంత విషమం.**

**బి కృష్ణమోహన్ జాతీయ చైర్మన్ గెజిటెడ్ ఆఫీసర్ తెలంగాణ ఆల్ పెన్షనర్ అసోసియేషన్ (టాప్రా) ఉపాధ్యక్షులు.**

హైదరాబాద్ మార్చి 31 (వార్త నిర్భయం) ఉస్మానియా యూనివర్సిటీ లింగ్విస్టిక్స్ విభాగంలో సేవలందించిన రిటైర్డ్ ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారీ ఆరోగ్యం అత్యంత విషమంగా ఉండడంతో చావు బ్రతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు పెన్షన్ బకాయిలు సకాలంలో అందక వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో అన్సారీకి రావాల్సిన పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.ఉస్మానియా యూనివర్సిటీ 1996లో లింగ్విస్టిక్స్ డిపార్ట్మెంట్‌లోని లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా, మహమ్మద్ అన్సారీ దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల భర్తీ ప్రక్రియ ఆలస్యమై, 2003లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జాయిన్ అయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ 01.04.2001 నుండి పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, 2003 నుండి ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తున్నది. ఈ స్కీమ్ క్రింద అన్సారీ జీతం నుంచి డబ్బులు కూడా జమ చేసుకుంది. అకస్మాత్తుగా ఈ స్కీముకు కూడా అర్హుడు కాదని 2018 వరకు జమ చేసుకున్న డబ్బులు తిరిగి అన్సారీకి చెల్లించింది. దీంతో రెగ్యులర్ పెన్షన్ మరియు ఎల్ఐసి లింకడ్ పెన్షన్ రెండింటికి అన్సారీ దూరమయ్యారు. అన్సారీ సెప్టెంబర్ 2003లో విధుల్లో చేరినందున, ఆయన కొత్త పెన్షన్ విధానం కిందికి వస్తారని యూనివర్సిటీ చెబుతున్నది. ప్రొఫెసర్ అన్సారీ తన సర్వీసును 2003 నుండి కాకుండా, నోటిఫికేషన్ వెలువడిన 1996 నుండి లెక్కించాలని, తనకు పాత రెగ్యులర్ పెన్షన్ స్కీం వర్తింపజేయాలని గత మూడేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నారు. ప్రొఫెసర్ అన్సారీ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. అంతేకాదు, యూనివర్సిటీ కేంద్రంగా అనేక మంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారు. రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలను సకాలంలో చెల్లించాలని గౌరవ హైకోర్టు ఆదేశించినప్పటికీ, ఇంతటి ఉద్యమ నేపథ్యమున్న విద్యావేత్తకు ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరం. తక్షణమే తమరు మానవతా దృక్పథంతో ప్రొఫెసర్ అన్సారీకి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు, పెన్షన్ బకాయిలు వర్తింపజేసి చెల్లించాలని, వారికి తక్షణ వైద్యసహాయం అందించేందుకు ఆదేశించాలని కోరుతున్నాను.

## రాగి వేణు మృతి అత్యంత బాధాకరం.



**- ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

వనపర్తి బ్యూరో మార్చి 31 (వార్త నిర్భయం)

వనపర్తి పట్టణం 1వ వార్డుకు చెందిన రాగివేణు మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రాగివేణు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విలువైన కుటుంబానికి తానెల్లప్పుడు అండదండగా ఉంటానని, మృతి చెందిన వ్యక్తిని తీసుకురాలేమని, మనోధైర్యం పాటించాలని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఓదార్చారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ జయశ్రీ చుక్కరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, జూఎఎ సభ్యులు శంకర్ ప్రసాద్, నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, లక్కాకుల సతీష్, స్థానిక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చదువుతోపాటు సంస్కారం, మానవతా విలువలు నేర్పించాలి.

**విద్యా వ్యవస్థ బలోపేతం కోసమే రూ. 1000 కోట్లు.**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



వనపర్తి బ్యూరో మార్చి 31 (వార్త నిర్భయం) విద్యాపర్తిగా పేరొంది దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం శుభసూచకమని, విద్యార్థులకు విలువలతో కూడిన చదువు, సంస్కారం, తల్లిదండ్రులపై భక్తిశ్రద్ధలు ఉండేలా విద్యా బోధన చేయాలని దాంతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను రాణించేలా ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం వనపర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన "బచ్ పన్" పాఠశాలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంత ప్రాంతం మీద ఉన్న అభిమానంతో ఎంతో కొంత సేవ చేసుకోవాలన్న దృక్పథంతో ఈ పాఠశాలను ఏర్పాటు చేసిన మీ రాసీపల్లి శ్రీనివాసులు కి, ఆయన కుమారుల కు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తుందని ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ లాంటి అనేక వాటిపై దృష్టి సారించి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విద్యాసంస్థలు ఉండేలా చర్యలు చేపడుతుందని అన్నారు ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక నూతన చట్టం తీసుకువచ్చారని, తల్లిదండ్రు లను సరిగా చూసుకోలేని వ్యక్తుల జీతాల నుంచి 10 నుంచి 15 వేల రూపాయలను అందజేసే విధంగా చట్టం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పలువురు నిరుద్యోగులకు అందుకు సంబంధించిన బుక్ మెటీరియల్ ను పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ గారు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్. క్రాంతి గౌడ్, పాఠశాల యాజమాన్యం పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామంలో పలు సమస్యల గురించి పర్యటించి తెలుసుకున్న సర్పంచ్.

**సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్ .**





చిన్నంబావి, మార్చి 31, వార్త నిర్భయం.

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఉప సర్పంచ్ ఆలేటి మాధవి మాధవరెడ్డి, వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని వీధులను సందర్శించారు.వీధి దీపాలు, మురుగు కాలువలు, మంచి నీటి కొరత, ఇంకుడు గుంతలు వంటి సమస్యలను పరిశీలించారు. ఎస్సీ కాలనీలోని పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల కష్టసుఖాలను తెలుసుకొని వారికి భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో అర్హులైన వారందరికీ ఇళ్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వార్త నిర్భయం



# ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ ప్రతినిధులను ఎన్నుకున్నారు .

**వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేయాలి**

**ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**

**మున్సిపల్ సిబ్బంది పద్ధతులు మార్చుకొని నిబద్ధతతో పని చేయాలి**






వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డివనపర్తి బ్యూరో మార్చి 31 (వార్త నిర్భయం) వనపర్తి పురపాలికలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 55.31 కోట్ల సవరించిన వార్షిక అంచనా బడ్జెట్ ను ఆమోదించిన వనపర్తి మున్సిపల్ కౌన్సిల్లి2026 -27 ఆర్థిక సంవత్సరంలో వనపర్తి పుర పాలిక లో రూ. 55.31 కోట్ల ఆదాయంలిబి సమకూర నున్నట్లు సవరించిన అంచనా బడ్జెట్ ను వనపర్తి పురపాలిక కౌన్సిల్ మంగళవారం ఆమోదం తెలిపింది మున్సిపాలిటీలో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్స్ నిధులు ఉన్నాయి. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగిన 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు 2025-26 సవరించిన బడ్జెట్, ఇప్పటి వరకు అయిన ఖర్చులు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బడ్జెట్ వివరాలను సభముందు ఉంచారు 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా బడ్జెట్ 53.85 కోట్లు ఉండగా 2026-27 కు 55.31 కోట్లు గా అంచనా వేశారు. ఇందులో 10 శాతం నిధులు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు గ్రీన్ బడ్జెట్ గా కేటాయించినట్లు చూపించారు. 1/3 వంతు బడ్జెట్ ను పురపాలక సంఘంలోని వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలు, మురికి వాడల అభివృద్ధికి వాడనున్నట్లు పేర్కొన్నారు.గత సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలలో 36.46 కోట్ల రూపాయలు ఆదాయంగా సమకూర్చుకోగా అందులో నుంచి 28.03 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. 8.43 కోట్ల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో ఓపెనింగ్ బ్యాలెన్స్ గా చూపించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మాట్లాడుతూ....లిబి వనపర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలో చూస్తే చాలా వెనుకబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ సభ్యులను గెలిపించారని, అందువల్ల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు త్వరలోనే ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ లోగా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, వారు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు అనే వివరాలు సభ ముందు ఉంచాలన్నారు అమృత్ 2.0 పనుల ప్రస్తుత స్థితిగతులు ఏంటి, విద్యుత్ స్తంభాలు ఎన్ని ఉన్నాయి, వాటి ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది, ఎన్నింటికీ వీధి దీపాలు ఉన్నాయి, ఇంకా ఎన్ని కావాలి, సి.సి. కెమెరాల పరిస్థితి ఏంటి, ఎన్ని పార్కులు ఉన్నాయి, వాటిలో ఉన్న మౌలిక సదుపాయాలు ఏంటి, మిషన్ భగీరథ పరిస్తితి ఏంటి అనే వివరాల పూర్తి నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు ఇప్పటి వరకు ఎన్ని టెండర్లు పిలిచారు, ఎన్ని పనులు నడుస్తున్నాయి, మున్సిపాలిటీకి మంజూరు చేయించిన 18.7 కోట్ల నిధులతో చేపట్టిన పనులు ఏమిటి, పట్టణంలో శ్మశాన వాటికల పరిస్తితి ఏంటి ఇంకా అవసరమైన స్థలం, శ్మశాన వాటికలో బర్నింగ్ మిషన్ ఏర్పాటు, దంపింగ్ యార్డులో యంత్రాల ఏర్పాటు వంటి అంశాలపై నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు.మున్సిపల్ సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేయాలి లేని పక్షంలో సెలవు పై వెళ్ళిపోవాలని హెచ్చరించారు.రోడ్డు పైన చిరు వ్యాపారం చేసుకునే వారిని నచ్చచెప్పి సమీకృత మార్కెట్ కు పంపించాలని, ఇంతముందు ఉన్న దుకాణాల రేటును గణనీయంగా తగ్గించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన వార్డులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు నిధులు సమకూర్చుకుంటేనే అభివృద్ధి సాధించవచ్చని సూచించారు. పురపాలికలో ప్రాపర్టీ ట్యాక్స్ వంద శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని, ప్రస్తుత సంవత్సరం ప్రాపర్టీ ట్యాక్స్ లక్ష్యం 5.50 కోట్లు ఉంటే ఇప్పటి వరకు వసూలు చేయాల్సిన బకాయిలే 7 కోట్లు ఉన్నాయని గుర్తు చేశారు.నిధులు సమకూర్చుకుంటే కేంద్ర నిధులు రావడం కష్టమని తెలిపారు వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఈర్లపల్లి గ్రామంలో మైనింగ్ అనుమతులు రద్దు చేయండి వినతి పత్రం అందజేత

జడ్చర్ల, మార్చ్ 31: వార్త నిర్భయం

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఈర్లపల్లి గ్రామంలో మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ మంగళం జడ్చర్ల ఎమ్మార్వో నర్సింగ్ రావుకి ఈర్ల పల్లి గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం జడ్చర్ల మండలం ఈర్లపల్లి గ్రామం సర్వేనెంబర్ 50 లో ఉన్న గుట్టను (కొండను) తవ్వకాలు వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామంలో ఉన్న కొండ వల్లన పశువుల మేతకు ఇతర వనరులకు సహకారంగా ఉందని అన్నారు. గన్నులతో తవ్వకాల వల్ల ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని దాని వలన భూమిలో నీరు ఉత్పాదన తగ్గిపోతుందని ప్రకృతి సంయుధాత దెబ్బతీయనే అవకాశం ఉందని అన్నారు. వెంటనే చర్యలు తీసుకొని మైనింగ్ అనుమతులను ఆపివేసి పనులను నిలిపివేయాలని పేర్కొన్నారు.ముఖ్యంగా గ్రామస్తులకు జీవనోపాధి గా వున్న గుట్ట తవ్వకాలు చేయడంతో గ్రామస్తులతో పాటు ఇతర పక్షులకు గూడు కట్టుకుని ఉంటున్నాయని అన్నారు,ఈ కార్యక్రమంలో శంకర్,నంద, కుమార్ తిరుపతి పాల్గొన్నారు



# అన్నెపర్తి జ్ఞానసుందర్ కు ఘన సన్మానం

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్**

సూర్యాపేట బ్యూరో మార్చి 31 (వార్త నిర్భయం)

సూర్యాపేట తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన అన్నెపర్తి జ్ఞాన సుందర్ ను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జ్ఞాన సుందర్ నాలుగోసారి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాల మహా నాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరక్క సంజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా దాసు, సలహాదారులు రాజారామ్, నీరుడు శ్రీనివాస్, బోప్పని శ్రీకాంత్, సల్వాది మల్లయ్య, బోల్లెద్దు జీవరత్నం,వల్లమల్ల ప్రకాష్, భార్గవ్,ఏసుదాసు, గాలి వికాస్, గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.



# ౧కల్తీసారా తాగకండంటే బద్నాం చేస్తారా?

**సినీ తారలు కూడా డ్రగ్ టెస్ట్ కోవాలి.**

**తారలపైనే అధికంగా డ్రగ్ రూమర్స్ ఉన్నాయి.**

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి .**

హైదరాబాద్, మార్చి 31: (వార్త నిర్భయం) తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనని బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ చేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అంటూ ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా సినీ తారలపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేసుకున్నానని చెప్పారు. సినీ తారలు కూడా డ్రగ్ టెస్ట్ చేసుకోవాలని ఆయన సూచించారు. సినీ తారలపైనే అధికంగా డ్రగ్ రూమర్స్ ఉన్నాయని గుర్తు చేశారు. కానీ రాజకీయ నాయకులపై డ్రగ్ రూమర్స్ తక్కువేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒక సారి డ్రగ్ టెస్ట్ చేసుకోవాలంటూ సినీ తారలకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూచించారు. డ్రగ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే షూటింగ్స్‌లలో పాల్గొనేందుకు వారికి అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు.చిత్ర పరిశ్రమలలోనే డ్రగ్స్ బారిన పడిన వారు అధికంగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు. సీఎం రేవంత్ మందు తాగడు.. సిగరెట్ ముట్టుకోడని తెలిపారు. తమ యాక్టర్ డ్రగ్ అడిక్ట్ కాదన్నారు. తాము కూడా డ్రగ్స్‌కి దూరంగా ఉండాలనుకుంటున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పసారాకు శతాబ్దాల చరిత్ర ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇటీవల వెల్లడించారు. ఈ ఇప్పసారా తాగడం వల్ల



ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. గతంలో ఈ ఇప్పసారి తాగి 110 ఏళ్లు బతికారని అనిరుధ్ రెడ్డి వివరించారు. అనిరుధ్ వ్యాఖ్యలపై ప్రజలు తమదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు.

# పెన్షనర్లంటే ప్రభుత్వానికి చిన్నచూపెందుకు?

**శ్రీశ్రీ కుమార్ 94403 54092.**



హైదరాబాద్ మార్చి 31 (వార్త నిర్భయం)

ప్రభుత్వ ఉద్యోగులు నాలుగు జీతం రాళ్ల కోసం నెల రోజులు కష్టపడి నెల మొదటి తేదీ కోసం ఆశగా ఎదురుచూసే అభాగ్య జీవులు. మూడు దశాబ్దాలకు పైగా తమ శక్తియుక్తులను ధారపోసి కుటుంబాలను త్యాగం చేసిన సేవామూర్తులు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ ఆ పథకాలకు ప్రాచుర్యం కల్పిస్తూ ఆత్మసంతృప్తి పొందుతారు. చిన్న పొరపాటు జరిగినా అటు ప్రభుత్వ అధికారుల చేత, ఇటు ప్రజల చేత విమర్శలకు గురవుతారు. అయినప్పటికీ తమ శక్తివంచన లేకుండా పనిచేస్తూనే ఉంటారు. ఇక ఉద్యోగ పర్వంలో విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ప్రభుత్వ నిర్ణయం ప్రకారం పదవీ విరమణ కూడా అంతే ముఖ్యం. ఉద్యోగాన్ని ఒక ఉద్యమం లాగా నిర్వహించిన వీరు విరమణ చెందిన తరువాత ఏ రకమైన ఆదరణకు నోచుకోకపోగా విమర్శలకు విషప్రచారానికి గురికావడం బాధాకరం. తోటి ఉద్యోగులు పట్టించుకోరు. సహచరులు సహకరించరు. సమాజం కూడా వారి పట్ల సానుభూతిగా ప్రవర్తించదు. చివరకు ప్రభుత్వం కూడా వారిని చిన్న చూపు చూడడం వారి మనసులను కలచి వేస్తున్నది.విరమణ చెందిన మరు రోజు నుండి వారు కార్యాలయాలకు తిరుగుతుంటే వారి పింఛన్‌కు సంబంధించిన కాగితాలపై అధికారులకు అక్కడ నుండి ఏజీ ఆఫీస్‌కు చేరడానికి చాలా సమయం తీసుకోవడంతో విరమణ చెందిన వారు విసిగిపోతారు. పింఛన్ కాగితాలు వచ్చినా ప్రభుత్వ దయాదక్షిణ్యాలకై ఎదురుచూసి వాళ్ల కళ్లు కాయలు కాసి పండిపోయి రాలిపోతున్న పరిస్థితి నేడు రాష్ట్రంలో ఆవిష్కృతమయింది. సామాజిక జీవితం నుండి విరమణ చెందిన వ్యక్తులు వ్యక్తిగత జీవితంలోనికి ప్రవేశిస్తారు. వారు తమకు రావలసిన బకాయిల గూర్చి సంవత్సరాలపాటు ఎదురు చూడవలసి రావడం దారుణం. ముఖ్యంగా వారు సర్వీస్‌లో ఉండగా అనారోగ్యంపై చేసిన ఖర్చులు కూడా విడుదల చేయడానికి ప్రభుత్వానికి చేయి రావడం లేదు. తాము మూడు దశాబ్దాలు దాచుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్ డబ్బు కూడా ఇవ్వడానికి ప్రభుత్వానికి ఇష్టం లేదు. గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బుకు కూడా అతిగతి లేదు. ఇది కూడా ప్రభుత్వ ఉద్యోగులు దాచు కున్న సొమ్ము మాత్రమే రిటైర్ అయిన ఉద్యోగులకు ఇవ్వవలసిన గ్రాట్యూటీ కమ్యూటేషన్ డబ్బు విడుదలకు ప్రభుత్వం రెండేళ్లకు పైగా నిరీక్షణలో ఉంచింది.తన వ్యక్తిగత అవసరాలు ముఖ్యంగా ఇంటి నిర్మాణం లేక కూతురు పెళ్లి అవసరానికి వస్తాయనకున్న డబ్బులు రాక పోవడంతో హతాశులైన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ విధంగా దాదాపుగా ఎనభైమంది రాష్ట్రంలో బలవన్మరణాలకు పాల్పడడం బాధాకరం.తమ జీవితాలను అర్ధాంతరంగా చాలించడంతో వారి కుటుంబ సభ్యుల జీవితాలు రోడ్డున పడ్డాయి. సర్వీస్ పెన్షన్ తీసుకోవలసిన వారు ఫ్యామిలీ పెన్షన్ తీసుకుంటున్నారు. అలాంటి పరిస్థితి దాపురించడం శోచనీయం. ఇక రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పెన్షనర్లపై తన వ్యతిరేక ప్రచారాన్ని విషప్రచారాన్ని కొనసాగిస్తూనే ఉంది. పదవి విరమణ చెందిన ప్రతి ఉద్యోగికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు కోటి రూపాయలు ఇవ్వవలసి వస్తున్నదని సభల్లోనూ, సమావేశాల్లోనూ పదేపదే చెప్పడం వింతగా ఉంది. ఉద్యోగులు తాము దాచుకున్న డబ్బును కూడా రాష్ట్ర ప్రభుత్వం దయాదాక్షిణ్యాలతో ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నది. ప్రభుత్వం ఇచ్చేది కేవలం గ్రాట్యూటీ మాత్రమే. ఇది గరిష్టంగా రూ.పదహారు లక్షల ఉంటుంది. ఇచ్చే కమ్యూటేషన్ సొమ్మును మరుసటి నెల నుండి 135 వాయిదాలలో వడ్డీతో సహా ప్రభుత్వం వసూలు చేసుకుంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్లుగా ఏ పెద్ద అధికారికి కూడా కోటి రూపాయల బకాయిలు ఇవ్వవలసిన పరిస్థితి ఉత్పన్నం కాదు. అయినా ఈ విధమైన దుష్ప్రచారం చేయడం పెన్షనర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమే. ప్రజలలో వారిని పలుచన చేయడమే. ఉద్యోగులు దాచుకున్న డబ్బులు భవిష్యత్తులో వసూలు చేసుకునే కమ్యూటేషన్ డబ్బును కూడా ప్రభుత్వం ఉదారంగా ఇస్తున్నట్లు చెప్పుకోవడం దారుణం. 30 ఏళ్ల సర్వీసుకు కేవలం కృతజ్ఞతగా ఇచ్చే గ్రాట్యూటీని మాత్రమే కోటి రూపాయలకు సమానంగా చెప్పుకోవడం ఆశ్చర్యకరం. ప్రభుత్వానికి మొదటి నుండి ఉద్యోగ వ్యతిరేక భావన ప్రబలంగా ఉంది. ఉద్యోగులు లేకుండా ప్రభుత్వాలు మనగలవా? దేశంలోనే అత్యధికంగా ఐదు డిఏలు బాకీ ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ప్రథమ స్థానంలో ఉంది. ఐదేళ్లకు ఒకసారి ఉద్యోగులకు ప్రకటించే పీఆర్సీని అమలుపరిచే ధైర్యం లేదు. తయారైన నివేదిక స్వీకరించే మనసు కూడా లేదు. రాజకీయ నాయకులు ఒకసారి చట్టసభలకు ఎన్నికఅయితే వారికి జీవితాంతం పెన్షన్ వచ్చే సౌకర్యం కల్పించుకున్నారు.కొంతమందికి రెండు పెన్షన్ల సౌకర్యం కూడా ఉంది. కానీ మూడు దశాబ్దాలు సర్వీస్ చేసి పదవి విరమణ చేసిన ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఇంత ఉదాసీనంగా నిర్దయగా ప్రవర్తించడం దారుణం. సకాలానికి రావలసిన డిఏల,పీఆర్సీలు ఇవ్వకపోతే ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు జరిగే ఆర్థిక నష్టాన్ని ఏ విధంగా పూడ్చుతారు? అందుకు ఎవరు బాధ్యత వహిస్తారు? ఉద్యోగుల హక్కుగా ఇవ్వాల్సిన సొమ్మును ఇవ్వడానికి కూడా ప్రభుత్వానికి ఇష్టం లేదు. ప్రతి నెలా 500 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్పుకుంటుంది.కానీ వాస్తవంగా అందులో సింహభాగం అంటే 350 కోట్లు రూపాయలు పైగా కాంట్రాక్టర్లకే చెల్లిస్తున్నది. అంటే కేవలం 150 కోట్లు మాత్రమే ఉద్యోగులకు పెన్షనర్లకు చెల్లిస్తున్నది. కానీ, ప్రభుత్వం ప్రచారం మాత్రం భిన్నంగా ఉంది. అంతేకాదు కొంతమంది పెన్షనర్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి చెల్లింపు ఉత్తర్వులు పొందిన వారికి ప్రయోజనం శూన్యం.మూడు నెలలలో చెల్లించవలసిన బకాయిలు మూడేళ్లవుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదు. మరోపక్క సెక్రటేరియట్‌లో మాత్రం పదిహేను శాతం కమీషన్ నడుస్తూనే ఉన్నది! దాచుకున్న సొమ్ముకు దిక్కులేదు. బకాయిల ఊసే లేదు. పదివేల కోట్లు బకాయిలు ఉండగా నెలకు 500 కోట్లు విడుదల చేసి అందులో 150 కోట్లు మాత్రమే పెన్షనర్లకు చెల్లిస్తే రెండేళ్లుగా విరమణ చెందిన ఉద్యోగులకు బకాయిల చెల్లింపు ఎప్పుడు పూర్తవుతాయి? మరి ప్రతినెల దాదాపు 800 మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు. వారి బకాయిల మాటేమిటి? ఉద్యోగులకైనా పెన్షనర్లకైనా ఉచిత ఆరోగ్య పథకం అమలుకు ఎప్పుడు నోచుకుంటుంది? ఊకదంపుడు ఉపన్యాసాలు, ప్రచార ప్రకటనలే అమలులో మాత్రం రిక్తహస్తాలే.ఒకేసారి పదివేల కోట్లు విడుదల చేస్తే పెన్షనర్ల బకాయిలన్నీ ఒకేసారి చెల్లించవచ్చు. కానీ, ఉద్యోగులకు ప్రజలకు మధ్య వైరం అగాధం సృష్టించే కుటిల ప్రయత్నాలు సమంజసం కాదు. ప్రజలు విజ్ఞులు కాబట్టి ముఖ్యమంత్రి ప్రకటనను వారు పట్టించుకోలేదు. సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయకపోగా ఉద్యోగులు, పెన్షనర్లపై ప్రజలకు ఒక వ్యతిరేక ప్రచారాన్ని చేయడం ప్రభుత్వానికి తగదు. ఆర్థిక క్రమశిక్షణ, నియంత్రణ లేని ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని రద్దు చేయాలని అడగడం కూడా బాధ్యతారాహిత్యాన్ని తెలుపుతుంది. బహిరంగ సమావేశాల్లో అసెంబ్లీలోను అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానము లేక ఎదురుదాడికి దిగుతున్నది. ప్రభుత్వం విచక్షణ విజ్ఞత లేకుండా వివక్షతో ప్రవర్తిస్తున్నదని నేడు నిరూపితమవుతున్న నిజం.

# నాగారం డివిజన్లో జిహెచ్ఎంసి అధికారుల ఆకస్మిక తనిఖీలు



హైదరాబాద్ బ్యూరో, మార్చి 31 (వార్త నిర్భయం)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం పరిధిలోని ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి (ఐఏఎస్) ఘట్‌కేసర్ సర్కిల్-6 పరిధిలోని నాగారం డివిజన్, ఎస్‌వి నగర్ కాలనీ రోడ్ నెం.2లో అకస్మాత్తుగా పర్యటించి ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఏ మరియు ఎస్ ఏ టి వాహన డ్రైవర్‌తో మాట్లాడి, గృహాల నుండి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. అలాగే, నిర్మాణ & కూల్చివేత వ్యర్థాలు సి &డి వేస్టేజ్ ప్రతిరోజూ తప్పనిసరిగా వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.తదుపరి, ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లపై సమీక్ష నిర్వహించి, 100% ఆదాయ వసూళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో, టాప్ 100 డిఫాల్టర్లలో ఒకటైన హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీని సందర్శించి, రూ. 19.22 లక్షల పెండింగ్ ప్రాపర్టీ ట్యాక్స్‌ను తక్షణమే చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వాణి ,ఎస్ డబ్ల్యూ ఎం డి ఈ ఈ శ్రీనివాస్ , ఏ ఈ ఈ చంద్రశేఖర్ , ఏఎంసీ నాగేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.